విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలి

విశాలాంధ్ర-భీమవరం: వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాలులో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికిసిత్ భారత్ సంకల్ప యాత్రకు చేపట్టిన ముందస్తు ప్రణాళికపై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేదికి వివరించి, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో తీసుకొన్న చర్యలపై జిల్లా పంచాయతీ అధికారి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలను సమీకరించడం, చైతన్య పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృత మైన ప్రచారం నిర్వహించడానికి ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈనెల 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని పంచాయతీలలో యాత్ర సాగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, నరసాపురం ఆర్డీవో యం. అచ్యుత్ అంబరీష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జునరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి కేసిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం - స్పందనకు 316 అర్జీలు

విశాలాంధ్ర-ఏలూరు: అర్జీదారుల సమస్యల పట్ల సకాలంలో స్పందించి నిర్ణీత గడువులోగా సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్‌తో పాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్‌ఓ ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, హాజరై ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో 316 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం -స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతోకూడిన విధంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా, మండల అధికారు లతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ స్పందన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిని పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

- జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికార్లను జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వని విధంగా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డియల్డివో కెసిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వేగం వద్దు...ప్రాణం ముద్దు

- జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: వాహనదారులు వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాలను గ్రహించాలని జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి తెలి పారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పి డి.మేరీ ప్రశాంతి స్పందన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి వచ్చిన 50 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. స్పందన కార్యక్ర మంలో ట్రైనీ కలెక్టర్ పూజ, జిల్లా అదనపు ఎస్పిఎంజెవి భాస్కరరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర -భీమవరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పోటీ ప్రపంచంలో విద్యార్థులకు దిశా నిర్దేశం కల్పిస్తున్నాయని విట్ లైబ్రేరియన్ డాక్టర్ వి.నాగరాజా రావు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల్లోని అంతర్లీన శక్తులను వెలికితీస్తాయని, ప్రజ్ఞా పాటవాలను మెరుగు పరుస్తాయన్నారు. అనంతరం ఆయన లైబ్రరీ ఫంక్షన్స్, డిజిటల్ లైబ్రరీ ప్రాముఖ్యత, అంతర్జాలంలో ఇ-బుక్స్, ఇ- జర్నల్స్ వెలికితీత తదితరాంశాలపై విపులీకరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్ మాట్లాడుతూ కళాశాల లైబ్రరీలోని పుస్తక సంపద, జర్నల్స్, ఇతర మౌలిక వసతులను వివరించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.ఎస్.వర్మ, సత్యనారాయణ, లైబ్రేరియన్ ఎం.శిరీష, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్, వంశీధర్, ఇందిర సరోజినీ విద్యార్థులుపాల్గొన్నారు.

నాయకుల మాటలు నమ్మొద్దు

విశాలాంధ్ర-ఉండి: మరో నాలుగు నెలల్లో ఎన్నికలు సమీపించడంతో అనేక పార్టీల నుండి నాయకులు వచ్చి బూటకపు వాగ్దానాలు చేస్తారని, అబద్ధపు హామీలు ఇస్తారని ప్రజలు అటువంటి నాయకులు మాటలు నమ్మకుండా ప్రస్తుతం వైకాపా అందిస్తున్న పథకాలను చూసి ఓట్లు వేయాలని వైసీపీ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పివిఎల్ నరసింహారాజు కోరారు. కోలమూరు గ్రామంలో సోమవారం రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం అనే కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ నడింపల్లి సత్యవతి రాంబాబు రాజు, గన్ రాజు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించా రని తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు జగన్ పై బురద జల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఉండి మండల కన్వీనర్ పెనుమత్స ఆంజనేయరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, జడ్పీటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం పథకంలో రూ. 10 లక్షల రుణం పొందవచ్చు

విశాలాంధ్ర - గణపవరం: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన రైతు నేస్తం రుణాలు సహకార సంఘాల ద్వారా ఎకరాకి 10 లక్షలు, ఒక రైతుకు 20 లక్షల వరకు రుణాలు పొందవచ్చునని, ది కాశిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ కోట సత్యనారాయణ అన్నారు. సహకార సంఘాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా 70వ అఖిలభారత సహకారం వారోత్సవాల్లో భాగంగా సోమవారం గణపవరం మండలం కాశిపాడు సహకార సంఘంలో రైతులకు సహకార రుణాలు అందించే విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ తరపున డిప్యూటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మీకాంతం, పర్సన్ ఇందుకూరి వెంకట నరసింహారాజు(ఐవీ రాజు) బొల్లం సూర్యకుమారి, సొసైటీ కార్యదర్శి (సీఈవో) ఇందుకూరి వెంకట రామకృష్ణంరాజు, సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వద్దు గ్రంథాలయమే ముద్దు

విశాలాంధ్ర-ఉండి: సెల్ ఫోన్ వద్దు గ్రంథాలయమే ముద్దు అనే నినాదంతో ప్రతి విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి మేధా శక్తిని పెంచుకోవాలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. ఉండి మండలం ఉండి గ్రామంలోని 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా పలు ఆటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు దాత నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ ఆర్థిక సహాయంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇందుకూరు సత్యనారాయణరాజు, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముదునూరు శివరామరాజు, కండాపు శ్రీనివాసరావు పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి తరం అంతా సెల్ ఫోన్‌కి అలవాటు పడిపోతున్నారని, దానివలన పిల్లలు సరైన మార్గంలోకి నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. నిరంతరం లైబ్రరీలోనే ఉంటూ పుస్తక పాఠకులకు విద్యార్థిని విద్యార్థులకు సహకరిస్తూ ఉద్యోగంలా కాకుండా ఒక బాధ్యతగా వ్యవహరిస్తున్న లైబ్రరీ మాస్టర్ జక్కంపూడి వెంకట కృష్ణమూర్తికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి, అభ్యుదయ విద్యా భవన్ స్కూల్ ప్రిన్సిపాల్ డి. దీక్షిత్ శర్మ, శశి స్కూల్ వెంకట్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ

విశాలాంధ్ర -భీమవరం: 22వ తేది బుధవారం జిల్లా వ్యాప్తంగా భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు డిపోల బస్సులకు సంబంధించి ప్రయాణికులకు ఉన్న సమస్యలపై డయల్ యువర్ ఆర్టీసీ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా శాఖ ఇన్‌చార్జి ఎన్.వి.ఆర్.వరప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ఉదయం 12 గంటల నుంచి 1.00 గంట వరకు డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమంలో మీ సమస్యలను విని పరిష్కారం చేస్తారని, ప్రయాణికులు 9959225479 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయ వచ్చని ఆయన కోరారు.

గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మండవల్లి: గ్రంథాలయాల్లో లభించే సేవలను చిన్నారులు, విద్యార్థులు,నిరుద్యోగులు ,మహిళలు వినియో గించుకుని లబ్ధి పొందాలని గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండా గారాలని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. మండవల్లి గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారోత్సవాల్లో నిర్వహించిన కాంపిటేటివ్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు,సర్టిఫికేట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధించవచ్చని ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని చిన్నారులకు సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుమ్మడి వెంకటేశ్వరరావు, చేబోయిన వీర్రాజు, మెండా సురేష్ బాబు, బొమ్మనబోయిన గోకర్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రంథపాలకురాలు షేక్ పర్వీన్ నాయకులకు స్వాగతం పలికారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-నూజివీడు : నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా సోమవారం నూజివీడులోని రామయమ్మారావుపేట ప్రాథమిక పాఠశాలలో, నెహ్రూపేటలోని సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలలో మాదకద్రవ్యాల వాడకం పై ఉపన్యాస పోటీలు,సందేశాత్మక లఘు చిత్ర నాటక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నవజీవన్ కో ఆర్డినేటర్ రవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం బాలలపై ఎక్కువగా వున్నదని అన్నారు. ముందు జాగ్రత్తతో మాదక ద్రవ్యాల అలవాటు ,ఆలోచనలపై అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని టి నరసాపురం ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మగింపు వేడుకలు గ్రంథాలయ చైర్మన్ నల్లూరి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సురేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవరచు కోవాలని తెలిపారు. పుస్తక పఠనం వలన విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, గ్రంథాలయ పాలకులు ఆర్ కిషోర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ మాధంశెట్టి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో 15 అర్జీలు

విశాలాంధ్ర-నూజివీడు: సోఎవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో 15 అర్జీలు అందాయి.డివిజన్‌లోని పలు గ్రామాలకు చెందిన అర్జీదారులు స్పందన కార్యక్రమానికి హాజరై తమ సమస్యలతో కూడిన అర్జీ పత్రాలను అందజేశారు.

గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర-ఏలూరు: గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని, అటువంటి గ్రంథాలయాలకు విద్యార్థులు నిత్యం వచ్చి గ్రంథ పఠనం చేయాలని బికెఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రంథాలయంలో సోమవారం లైబ్రేరియన్ వాసుకి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భావితరాల పౌరులకు విద్యా విజ్ఞానం వినోదం అందించడంతోపాటు అనేక ఉన్నత ఉద్యోగాలకు ప్రవేశ పరీక్షలు రాయుటకు అవసరమగు జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా చాటపర్రులో జిల్లా పరిషత్ హైస్కూలు, లిటిల్ ఫ్లవర్ స్కూలు తదితర విద్యాసంస్థలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వకృత్వము చిత్రలేఖన నిర్వహించిన పోటీలలో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రరియన్ దొడ్డపు నేని రాధాకృష్ణ, తణుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పి.సూర్యరావు, కెమిస్ట్రీ అధ్యాపకులు పి.రాము, ఉపాధ్యాయులు రామకృష్ణ, బికెయంయు ఏలూరు మండల కార్యదర్శి పొటేలు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

8 నుండి అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-చింతలపూడి: అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుంచి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) చింతలపూడి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జి. అంజమ్మ, ఆర్. మరియమ్మ పిలుపు నిచ్చారు. సోమవారం చింతలపూడి సిడిపిఓ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ తెలంగాణ జీతం కన్నా రూ.1000 ఎక్కువ ఇస్తానని హామీ ఇచ్చి ఆ హామీని విస్మరించారని విమర్శించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు జరగడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని ఆఖరి జీవితంలో 50 శాతం పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత 4 సంవత్సరాలుగా పలు దఫాలుగా ఉద్యమాలు నిర్వహిస్తూ గత నెల 9వ తేదీన ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడి వర్కర్స్ సంఘాలు అంగన్వాడి ప్రిన్సిపల్ సెక్రెటరీతో జరిపిన చర్చల్లో ఇచ్చిన హామీలను అమలు పరచనందున డిసెంబర్ 8 నుంచి మూడు సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని ఈ సమ్మెకు సంబంధించి నోటీసు అందజేసినట్లు తెలిపారు. నోటీసు ఇచ్చిన వారిలో ఏఐటియుసి ఏరియా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ఉన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహాసభలకు టీవీఎస్ రాజు, మధు ఎంపిక

విశాలాంధ్ర-కామవరపు కోట: అంతర్జాతీయ తెలుగు మహాసభలకు మండలం నుండి ఇద్దరు ఎంపికైనట్లు ఉత్తర్వులు అందాయని ప్రముఖ కళాకారులు టీవీఎస్ రాజు, సోషల్ వర్కర్ అండ్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు వీరమల్ల మధు తెలిపారు. 2024 జనవరి 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభలకు మండలాల వారీగా ఎంపిక నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు అధ్యక్షులుగా గజల్ మాస్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైతన్య రాజు, ప్రధాన కార్యదర్శిగా చక్రవదానుల రెడ్డప్ప దవేజి, ముఖ్య సమన్వయకర్తగా కేశిరాజు రాంప్రసాద్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష విశిష్టతను, ఖ్యాతిని దశదిశలా వ్యాపింప చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలుగు మహాసభల విశిష్టత చాటి చెప్పటం కోసం త్వరలోనే వివిధ కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు టీవీఎస్ రాజు, వీరమల్ల మధు తెలిపారు.

విజయవాడ సీపీఐ నిరసన దీక్షలో కళింగ

విశాలాంధ్ర-పెంటపాడు: రాష్ట్రంలో తీవ్రమైన కరువు సమస్య, కృష్ణాజలాల పునఃపంపిణీ కై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరసన దీక్షలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుతో కలిసి సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్షణరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంచుకోవాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకవాలని లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ అన్నారు. గ్రంథాలయాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చైతన్యపర్చటం అభినందనీయమని పేర్కొన్నారు. విజ్ఞానాన్ని పెంచు కోవటం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారై సమాజానికి ఉపయోగపడతారని వివరించారు. లింగపాలెం గ్రంథాలయ వారోత్సవాల ముగింపులో ఈయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారోత్సవాలలో పాల్గొని వివిధ పోటీలలో విజేతలైన 70 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తగరంహేమలత, పి.హెచ్‌సి వైద్యాధికారి నవీన్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ నిర్వాహకులు ఎస్.ఎ.లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయపోరాటంలో చంద్రబాబుదే విజయం

విశాలాంధ్ర-చాట్రాయి: న్యాయ పోరాటంలో చంద్రబాబుదే విజయమని తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి పగడం సౌభాగ్యవతి కొనియాడారు. స్కిల్ స్కాం కేసులో తెదేపా అధినేత నారా చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ వచ్చి నేపథ్యంలో ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ దిగజారి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. నిజం నిలకడ మీద తేలుతుందని అంతిమ విజయం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రజా క్షేత్రంలో చంద్రబాబు విజయం ఖాయమన్నారు. ప్రజలంతా చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు.

ప్రజారక్షకుడికి ఏసీ హెల్మెట్లు పంపిణీ

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : ప్రజారక్షకుడికి రక్షణ కవచాలైన హెల్మెట్స్, గ్లౌజ్, రైన్ కోట్స్ అందించిన ఎస్ ఆర్ కె ఆర్ కాలేజ్, వాసవి క్లబ్, చాంబర్ ఆఫ్ కామర్స్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందించిన వస్తువులను సోమవారం భీమవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఎస్పి యు. రవి ప్రకాష్ అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఒక వరం లాంటిదన్నారు. ప్రజల రక్షణార్థం పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎండనక వాననక కష్టపడుతుంటారన్నారు. వారికి ప్రజల క్షేమమే పోలీసుల ధ్యేయం అన్నారు. పోలీసులకు తమ వంతు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు గ్లౌజులు వితరణ చేసిన స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలను ఎస్ పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ వి సుబ్బరాజు , అడిషనల్ ఎస్ పి రవికుమార్, భీమవరం డిఎస్ పి శ్రీనాథ్ , సిఐలు ఎస్ ఐ లు, సిబ్బంది స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి: పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి గ్రేట్-3 శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో పాల్గొన్నారు. గ్రంథాలయంలో ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత శ్రేణిలో తీర్చిదిద్దేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. అన్ని రంగాలకు చెందిన మేధావుల జీవిత చరిత్రలు, కవులు, సాంకేతికవిజ్ఞానం పాఠ్యపుస్తకాలకు సంబంధించి సమగ్ర రచనలు అందుబాటులో ఉంటాయ న్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పలు ఆటల పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు ఎంపీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవో రమణబాబు, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు , లైబ్రేరియన్ ఎం. శ్రీదేవి, హెచ్ఎం విజయకుమార్, ఎన్. మోహన్, గిరిధర్, జడ్పీ స్కూల్, ఇండోసాక్సన్, సహాయమాత, వికాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని , విద్యార్థులు ,బిడిసిలు పాల్గొన్నారు.

దళితులారా మేల్కొనండి

విశాలాంధ్ర-ఏలూరు: గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలి రాబోయే ఎన్నికల్లో దళితుల ఓట్ల కోసం ఇప్పుడు వైసీపీ నేతలు సామాజిక సాధికార యాత్ర చేస్తున్నారని దళితులందరూ అప్రమత్తంగా ఉండాలని టిడిపి ఎస్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద దళితులారా మేల్కొనండి అనే నినాదంతో దళితుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసినందుకు ఈ యాత్ర చేస్తున్నారా? అని ప్రశ్నించారు. వైసీపీ సామాజిక సాధికార నయవంచన యాత్రపై విదేశీ విద్య పథకానికి ముఖ్యమంత్రి జగన్ తన పేరు పెట్టుకోవడం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు అవమానం కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో దళితులందరూ ఐక్యమై అరాచక పాలనను అంతమొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోమాటి విక్రమ్, జాలా శివశంకర్, సరిపెల్లి పెద్దిరాజు, థామస్, రేవులుగడ్డ లాలా లజపతిరాయ్, కోడేలు చంటి, దళిత నాయకుడు రాజు,తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

విశాలాంధ్ర -భీమవరం: గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని, సమాజాభివృద్ధికి పునాదులని డీఎన్నార్ విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అన్నారు. డీఎన్నార్ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రంథాలయాలులేని షమాజాన్ని ఊహించలేమన్నారు. సమాజ వికాసం గ్రంథాలయాలతోనే సాధ్యమని విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పలుపోటీల్లో గెలుపొందిన విద్యార్థిలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శాంతకుమారి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ సోమరాజు, లైబ్రేరియన్ ఎం.వెంకట్, పి.జి. లైబ్రేరియన్ కె.వి.విజయలక్ష్మి, ఆర్.ఆర్.డి.ఎస్. లైబ్రేరియన్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు: విద్యార్థులు గ్రంథాలయాన్ని వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఉంగుటూరు శాఖ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు నిర్వహించారు. గ్రంథాలయ పాలకులు సిహెచ్ గంగాధర్ రావు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు దొంతంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు గ్రంథాలయానికి వెళ్ళి పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. మాజీ గ్రామ సర్పంచ్ పెనుగొండ సూర్యచంద్రరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తే ఉన్నత శిఖరాలకు వెళ్తారన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, నీతి పద్యాల,రన్నింగ్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి గంగాధరరావు ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు దేవాలయాలు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం హైస్కూల్లో సోమ వారం గ్రంథాలయ వారోత్స వాల ముగింపు సభ నిర్వహిం చారు. హెచ్ఎం గుళ్ల ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు వంటివి అని, పుస్తక పఠనం అలవాటు చేసుకోవటం వల్ల మేధావులుగా మారుతారన్నారు. తెలియజేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. బివి రావు, రాజకుమారి, రవి, లక్ష్మీనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : విద్యార్థులు చిన్ననాటి నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవడానికి గ్రంథాలయాలకు తప్పనిసరిగా రావాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు యు. రాముడు ఆధ్వర్యంలో నిర్వహించిన 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం గ్రంథాలయం వద్ద వారోత్సవాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన 52 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

మహిళలకు ఉపాధి చూపుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందడం కోసం తపన ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని కొయ్యలగూడెం మండల తపన ఫౌండేషన్ ఆర్గనైజర్ ఆరేటి ఏసుబాబు పేర్కొన్నారు. మండలంలో రాజవరం గ్రామంలో తపన ఫౌండే షన్ ద్వారా మహిళలకు ఉచితంగా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించి 60 రోజులు పూర్తి కావడంతో శిక్షణ కేంద్రాన్ని ఏసుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గారపాటి సీతారామాంజ నేయ చౌదరి, తపన ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుండి గ్రామీణ ప్రాంతాలలో ఉచితముగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, యువతచెడు మార్గంలో నడవకుండా క్రీడా పోటీలను ఏర్పాటు చేసి వారికి చేయూతనిస్తున్నారని తెలిపారు. మహిళలు వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి ఆర్థికంగా బలోపేతం చెందడం కోసం ఉచితముగా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికిసర్టిఫికెట్లనుజారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తపన ఫౌండేషన్ అధినేత సీతా రామాంజనేయ చౌదరి చేస్తున్న పలు కార్యక్రమాలను గుర్చి గ్రామంలోని మహిళలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోనా రామకృష్ణ, బచ్చు బాబురావు, చౌడగిరి కృష్ణమూర్తి, నెక్కంటి సూర్య కుమారి, మల్ల బత్తుల రామకృష్ణ, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణ పురంలో టిడిపి ఆధ్వర్యంలో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేసే కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి కార్యదర్శి నల్లా ఆనంద్ కుమార్, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నేకూరి ఆశీర్వాదం, సప్పా వీరబాబు, యెగ్గిన శ్యామల, గురువెల్లి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఏలూరు అగ్రహారం లోని కస్తూరిబా నగరపాలక బాలికొన్నత పాఠశాల బాలికలకు "డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో" అనే అంశంపై సందేశాత్మక లఘు చిత్ర నాటక ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒకటవ పట్టణ సీఐ లక్ష్మణ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వలన విద్యార్థుల జీవితం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి. నెహేమియా, పాఠశాల ప్రధానిపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు గంగాలక్ష్మి, రుక్మిణి, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామదేవత ఆలయ 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు గ్రామదేవత ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి.భీమడోలు గ్రామ దేవతలు శ్రీమద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మ, గంగానమ్మ, పోతు రాజుబాబు ఆలయాల 15వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలు చలివిడి పానకాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవార్లకు పోతురాజుబాబుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన మహిళా భక్తులకు చీరలు జాకెట్ ముక్కలు గాజులు, అమ్మవారి ప్రసాదం అందించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు మాట్లాడుతూ భీమడోలు సంతమార్కెట్లో వేంచేసి ఉన్న గ్రామదేవతలు గ్రామాన్ని అనునిత్యం కాపాడుతున్నారని, 15సంవత్సరాల క్రితం నిర్మించిన అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భీమడోలు గ్రామ ప్రజలు మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పని చేస్తుందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఏఎంసీ నూతన పాలకవర్గం తొలి సమావేశం సోమవారం మార్కెట్ యార్డులోని మీటింగ్ హాలులో జరిగింది.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేస్తుందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఆర్బికేల ద్వారా సరఫరా చేయడంతో పాటు రైతు పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మన ప్రాంతంలో రైతులు పండించే వివిధ రకాల పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ కమిటీ తన వంతు ప్రయత్నం చేస్తుందన్నారు. ట్రేడర్లతో మాట్లాడి వివిధ రకాల ఉత్పత్తులు ఇక్కడ కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయడం ద్వారా రైతు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చైర్మన్ తెలియజేశారు. వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని దాల్వాకు సాగునీటి ఎద్దడి రాకుండా ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ సీలేరు జలాలు తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చోడగిరి సత్యనారాయణ (చినబాబు), జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఏఎంసీ సెక్రెటరీ ప్రభాకర్ లు మాట్లాడారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , ఏడిఏ మురళీకృష్ణ,, కొమ్ముగూడెం, ఆరుగొలను, కుంచనపల్లి సొసైటీల చైర్మన్‌లు పాల్గొన్నారు.

క్విజ్, వక్తృత్వ పోటీలలో మేధా ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కొయ్యలగూడెం మండల స్థాయిలో గ్రంథాలయం వద్ద జరిగిన వివిధ పోటీలలో మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ ఎస్. మధు పేర్కొన్నారు. జూనియర్ విభాగంలో క్విజ్,వకృత్వం, డ్రాయింగ్ లో మండలంలో ప్రథమ స్థానం పొందారని, చిత్రలేఖన పఠనం లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం, పాటల పోటీలలో మూడవ స్థానం పొందారని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్. వి. ధనరాజు, పి ఈ టి వి. రవిబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

రూరల్ టూరిజంలో దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -భీమవరం: పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకుగానూ 2024 ఏడాదికి పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖాధికారి ఎండీ.హెచ్.మెహరాజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పర్యాటకం, బాధ్యాతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్ నెస్ రంగాలకు సంబంధించిన వారు దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. వీరు తమ దరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.రూరల్.టూరిజం.గవ్.ఇన్ వెబ్ సైట్లో ఆన్ లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. బెస్ట్ రూరల్ టూరిజం విలేజెస్ గా ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పురస్కారాలు అందజేస్తారని మరిన్ని వివరాలకు 98499 09082, 63099 42024 నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-వీరవాసరం: విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయం పుస్తక పఠనం చేయాలని ఎంపిపి దుర్గాభవాని తెలిపారు. స్థానిక బోసు పవిడయ్య శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంధ పాలకుడు బత్తుల హనుమంతరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న నీతి కథలను చదివి నైతిక విలువలు పెంచుకోవాలని, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సూచించారు. మరో అతిథి, గ్రామ సర్పంచ్ మంగతాయారు మాట్లాడుతూ విజ్ఞానం పెంచుకోవాలంటే విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, స్థానిక గ్రంథాలయం ఉపయోగించుకుని గ్రామానికి చెందిన అనేకమంది వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో శెట్టిబలిజపేట, పెదపేట, చినపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, ఎస్.ప్రసాద్ బాబు, విబిఎల్.దేవి, పి.సాయిబాబు, రీడర్ వి.సీతారామరాజు, గ్రామపెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బూరుగగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చాట్రాయి: బూరుగగూడెంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి ప్రారంభించారు. చాట్రాయి మండలం బూరుగు గూడెం గ్రామంలో రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ద్వారా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. అన్నదాత లందరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చాట్రాయి మండల వ్యవసాయ అధికారి బి.శివశంకర్ మాట్లాడుతూ 17 శాతం తేమఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవచ్చన్నారు.

ప్రకృతి ఆధారిత వ్యవసాయ కూరగాయల దుకాణం

విశాలాంధ్ర-పెంటపాడు: మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో రైతు సాధికార సంస్థ జోనల్ కోఆర్డినేటర్ (9 మండలాల ఇన్‌చార్జి) గద్దె వెంకటరత్నం పర్యవేక్షణలో ప్రకృతి ఆధారిత వ్యవసాయం కూరగాయల స్టాల్‌ను ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కె. హరికృష్ణ,ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ ఇన్‌చార్జిలు జి. వీర్రాజు, ఎం. గౌరీ, కె. హేమలింగేశ్వరరావు ఆర్గానిక్ కూరగాయల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం (రత్నాజీ) మాట్లాడుతూ బి. కొండేపాడు, అల్లంపురం,మీనవల్లూరు, చిన్నతాడేపల్లి గ్రామాలలో ప్రకృతి ఆధారిత వ్యవసాయం ద్వారా కూరగాయలను పండించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. గోవుమూత్ర ఆధారంతో, ప్రకృతి ఆధారిత పంటలను పండించిన ఆహారాలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.

పాఠశాలల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పాఠశాలల సమగ్ర సమాచారం అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి -1 టి రామ్మూర్తి తెలిపారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు అభివృద్ధి ప్రణాళికపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ 2024- 25 విద్యాసంవత్సరానికి బడ్జెట్ ప్రణాళికను తయారు చేయుటకు సమర్థ వంతంగా పాఠశాలలు నిర్వహించటానికి పాఠశాలలకు కావలసిన వసతులు, ఉన్న వనరులతో ఏఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపై విద్యాకమిటీలతో సమావేశాలు నిర్వహించి పాఠశాలల అభివృద్ధి ప్రణాళికను తయారు చేయలని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఎంఇఓ-2 ఎస్ కళ్యాణి, సిఆర్ఎంటిలు, డేటా ఆపరేటర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపీనాథపట్నంలో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఏపీకి మళ్లీ జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జగనన్న గెలిపించాలన్నారు. ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల ప్రచార డాష్ బోర్డు ను మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగరావు ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి,ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పీటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, సొసైటీ యెలి శెట్టి చైర్మన్ పాపారావు బాబ్జి,పుప్పాల గోపి, మండల పరిషత్ సూపరిటెంట్ ఆంజనేయ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రానున్నది వైసీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-ఉండి: రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని వైకాపా జెండా రెపరెప లాడుతుందని వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పి వి ఎల్ నరసింహరాజు అన్నారు. ఉండి మండలం కోలమూరు బస్టాప్ వద్ద సోమవారం వైకాపా స్థూపం నిర్మించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పివి ఎల్ నరసింహారాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసి రాష్ట్ర ప్రజల ముందు లెజెండ్ నాయకుడుగా నిలబడిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడింపల్లి సత్యవతి రాంబాబు రాజు, రాజేష్ వర్మ, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ మహంకాళి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఉపాధి పనుల ప్రజావేదిక

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన ఉపాధి పనుల నివేదికను లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగే ప్రజావేదికలో వెల్లడించటం జరుగుతుందని ఎంపిడిఓ ఆశీర్వాదం తెలిపారు. ఈ పనులకు సంబంధించి గ్రామాల వారీగా సామాజిక ఉపాధి బృందం తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలో నిర్వహించే ప్రజావేదికలో ద్వామాకు చెందిన జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ఎంపిడిఓ తెలిపారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం దేవరపల్లిలో బి.హెచ్.ఎస్, ఆర్.వి.ఎల్. ఎం. డిగ్రీ కాలేజీలో దేవరపల్లి మండల మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ స్టూడెంట్స్‌కు కెరీర్ గైడెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డి.ఎస్. కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మానవత ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి హాజరయ్యారు. విద్యార్థులకు మూడు గంటల పాటు సుదీర్ఘంగా కెరియర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దేవరపల్లి మండల మానవత చైర్మన్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ దేవరపల్లి మండల వ్యాప్తంగా అన్ని పాఠశాల, కళాశాల, విద్యార్థులకు నైతిక విలువల బోధన, వ్యక్తిత్వ వికాస, పాఠశాల విద్య తర్వాత వారికి అవసరమైన మార్గదర్శకాలను తెలియజేసే తరగతులను నిర్వహిస్తామని తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవత కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేవరపల్లి మండలలో మానవత ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలు కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం డిగ్రీ కాలేజీలో ప్రతిభ విద్యార్థులకు మానవత ఆధ్వర్యంలో మెడల్స్, షీల్డ్‌లు, ప్రశంస పత్రాలు, డిక్షనరీలు, ప్యాడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్రబోస్, డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతుకూలీల ధర్నా

విశాలాంధ్ర - పెద్దాపురం : జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో సీలింగ్ భూములను పెత్తందారులకు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని కోరుతూ ఏపీ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న భూముల్లో హెచ్చరిక బోర్డులు తొలగించి, సాగులో ఉన్న తమకే పట్టాలివ్వాలన్నారు. పెత్తం దారులకు మద్దతు నిలుస్తున్న రెవెన్యూ అధికారుపై చర్యలు తీసుకుని, ఈ వ్యవహారంపై ఆర్డీఓ విచారణ జరపాలని కోరారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంచే ఆంజిబాబు, మంగాదేవి, డి సురేష్, ఛార్లెస్, సత్తిబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

యూటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగభూషణం

విశాలాంధ్ర - గోకవరం : బూరుగుపూడి ద్వారకామాయి ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన యూటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కౌన్సిల్‌లో గోకవరం మండలం నుండి సీనియర్ ఉపాధ్యాయుడు,రెండు పర్యాయములు గోకవరం మండల యూటిఎఫ్ ప్రధానకార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయులకు సేవలు అందించిన నాగభూషణం ను యూటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

యూటిఎఫ్ గౌరవాధ్యక్షులుగా శంకరుడు

విశాలాంధ్ర-దేవరపల్లి: తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా దేవరపల్లికి చెందిన యు. శంకరుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆయన గౌరవ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు గతంలో శంకరుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా 18 సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం దేవరపల్లి మండల జేఏఫ్ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఎన్నిక పట్ల యూటీఎఫ్ దేవరపల్లి గోపాలపురం నల్లజర్ల మండల శాఖలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా శంకరుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు శంకరుడును అభినందించారు.

ఆదిత్య విద్యార్థులచే రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో ఆదిత్య విద్యార్థులచే కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కాకినాడకు చెందిన సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకురాత్రి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించడము జరిగినట్లు కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజర్ పి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. కళాశాల డీన్ డాక్టర్ అంగజాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ రక్తము అవసరమైన ఆదిత్య విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావడం ఎంతో అభినందనీయ మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టూరి రాంప్రసాద్, కంటి ఆసుపత్రి సిబ్బంది ఎం.పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆడుదాం ఆంధ్రకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్రస్థాయి టోర్నమెంట్ పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వాలం టీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, వంటి ఐదు క్రీడలకు సంబంధించి ఎంపిక చేసిన సీనియర్ పీడీలు, పిఈ టీ ల ద్వారా స్పోర్ట్స్ వలంటీర్లకు రెండు రోజులపాటు నిర్వహించే ట్రైనింగ్ ప్రోగ్రాం సోమ వారం ఎంపీడీవో, ఎంఈఓ సిహెచ్ సక్సేనారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణరాజు తెలి పారు. ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ 27, మంగళ వారం నుండి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ డిసెంబర్ 15 ప్రారంభం అవుతుంది.

వంటశాలకు నిప్పు పెట్టిన యువకుడి అరెస్టు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండల పరిధిలోని రాణేలంక దేవి సెంటర్లో గల పేరూరి సీతామహాలక్ష్మి కుమారుడు పేరూరి కోటేశ్వరరావు వారు నివసిస్తున్న బిల్డింగ్‌ని ఆనుకుని ఉన్న వంట పాకను మద్యం మత్తులో దాహనం చేశాడు. దీంతో ఇంట్లోని సామాన్లు మొత్తం కాలిపోయాయి. తల్లి సీతామహాలక్ష్మి ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు కోటేశ్వరరావును ఎస్ఐ శివప్రసాద్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని అమలాపురం డిఎస్పి అంబికా ప్రసాద్ తెలిపారు.

నాటుసారా వ్యాపారంలో నలుగురి అరెస్ట్

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండల పరిధిలో నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న నలుగురిని ఎక్సైజ్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. కాకినాడ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచి విస్తృత దాడులు నిర్వహించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఇటీవల కాకినాడ జిల్లా పరిధిలోని ఎక్సైజ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తమ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ సంయుక్త సంచాలకులు ప్రేమ్ ఖాజాల్ జరిపిన సమీక్షలో సామర్లకోట మండల పరిధిలో నాటుసారా వ్యాపారాలు అధికంగా ఉన్నట్టు ఫిర్యాదులు వస్తుండ డంతో తమ దృష్టికి ఉన్నతాధికారులు తీసుకు వచ్చారన్నారు. సోమవారం తెల్లవారు జాము నుంచి దాడులు చేపట్టామన్నారు. దాడుల్లో ఇంకా హెచ్‌సిఐ ప్రసాద్, సిబ్బంది గంగాధర్, నవీన్, రమణ, వినయ్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

ఈనో చూవీ బైట్స్ విడుదల

విశాలాంధ్ర-రాజమండ్రి: ఈనో హేలియన్ (గతంలో గ్లాక్సో స్మిత్క్లైన్ కన్స్యూమర్ హెల్త్కేర్) సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్, ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, 'ఈనో చూవబుల్ బైట్స్‌ను 1.టాంగీ లెమన్ 2.జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తునట్లు ప్రకటించింది.ఐదు దశాబ్దాలకు పైగా, ఈనో లక్షలాది మందికి నమ్మకంగ ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తూ వచ్చింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి- బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ. ఇప్పుడు విమానాశ్రయం, బస్/ రైల్వే స్టేషన్, రెస్టారెంట్లు లేదా మాల్స్ ఇలా ఎక్కడ ఎసిడిటీ సమస్య ఎదురైనా ఈ కొత్త రుచికరమైన చూవబుల్ బైట్స్ను నమలండి. ఈనో ద్వారా విశ్వసనీయమైన వేగాన్ని, సమర్థవంతమైన ఉపశమనాన్ని పొందండి. ఈనో చూవబుల్ బైట్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 1000 మి.గ్రా ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా, ఇది 1 నిమిషం లోపు ఎసిడిటీపై పని చేస్తుంది

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని కాండ్రకోట గ్రామంలో సోమవారం 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హౌసింగ్ చైర్మన్ దొరబాబు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరేలే సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అదనంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని అందిచేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి. వైస్ ఎంపీపీ మిరియాల రాజా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

విశాలాంధ్ర - కిర్లంపూడి : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. సోమవారం కిర్లంపూడి మండలం బూరుపూడి గ్రామంలో పాఠంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్య మంత్రి కావాలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో ఉన్న దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, గ్రామంలో రెండు చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. పాఠంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఆశపు బద్రి, పాఠం శెట్టి విశ్వనాథం, తోట వెంకటేశ్వర్లు, దోమాల గంగాధర్, తామరాడ అడబాల శ్రీను, కాయల శివ, పెద్దింశెట్టి లక్ష్మణరావు, నరిసే సంతోష్, ఈవోపీఆర్డి, మార్కండేశ్వర రావు, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో కొయ్యలగూడెం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి పట్టణ, మండల అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, బలుసు నాగేశ్వరరావు, ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దుర్గాదేవి, రాచూరి మదన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అవగాహనా సదస్సులో ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్

విశాలాంధ్ర - కాకినాడ : విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ఎస్ రమేష్ అన్నారు. ఎంఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాపిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు చర్యలు తప్పవన్నారు.లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే వాహనాలు నడపాలన్నారు. వాహనాలపై వెళ్లే విద్యార్థులు విధిగా తమ వెంట వాహనాలకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లు ఉండేలా చూసుకోవాలన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల విద్యార్థులకే కాకుండా ఎదుటి వారికి కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా బైకులు నడపాలని విద్యార్థులకు సూచించారు. మితి మీరిన డ్రైవింగ్ ప్రమాదకరమని వివరించారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని వేగంగా వెళ్లి ప్రాణాలను పోగొట్టుకుని తల్లిదండ్రులకు కడుపు కోత మిగల్చవద్దని విద్యార్థులకు సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు బైకులు ఇవ్వవద్దని కోరారు. చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే తరచూ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరికైనా ఉచిత న్యాయ సహాయం కావాలంటే మండల లీగల్ సర్వీసెస్ వారిని సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన దివ్యాంగుల అభయ యాత్ర

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీలో జనసేన పార్టీ నాయకులు పిఏసి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలమేరకు మావులూరి సురేష్ మరియు రాగిణిల ఆధ్వర్యంలో 39వ డివిజన్లో గల అక్షయపాత్ర వీధి నందు దివ్యాంగుల భరోసా యాత్ర జరిగింది. ఈ యాత్రలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు దివ్యాంగులు సూర్యనారాయణ,దివ్యలతో కలిసి వారితో వారి సమస్యలపై చర్చించి భరోసానిచ్చే ప్రయత్నం చేసారు. ఈ వైసిపి ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనం ఇచ్చే పనుల కన్నా దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. దివ్యాంగులు ప్రతి పనికీ తమ సర్టిఫికేట్లను దఖలు చేయడానికి రక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వీరికి ప్రత్యేకమైన విధివిధానాలను ప్రవేశపెట్టాలనీ, అందుకు తగిన ఆలోచనలు రాబోయే జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో మెరుగైన నిర్ణయాలతో మేలు కలుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల శ్రీనివస్, శివ, చిరంజీవి, సతీష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.